


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్: అవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 11-10-2025 సంపుటి : 07 సంచిక : 152 పేజీలు : 8 వెల : రూ 3-00


# ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు..

## రూ.1.17 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ కేబినెట్ కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపినట్లు మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంపై మంత్రి మాట్లాడారు. ఇవాళ జరిగిన క్యాబినెట్ మీటింగ్ రాష్ట్ర ఆర్థిక పురోగతి, ఏఐ అభివృద్ధికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఎస్ఐపీబీ మీటింగ్‌లో చర్చించిన నిర్ణయాలకూ క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి కొలుసు స్పష్టం చేశారు.గడిచిన 15 నెలల కాలంలో రాష్ట్ర అభివృద్ధి, ప్రజల శ్రేయస్సుకు అనేక పాలసీలు ఇచ్చామని కొలుసు పార్థసారథి తెలిపారు. వివిధ పాలసీలకు అనుగుణంగా ప్రోత్సాహకాలు ఇచ్చి రూ. 1.17లక్షల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపినట్లు చెప్పారు. సుమారు 70 వేల ఉద్యోగాలు వచ్చేలా క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. అలాగే టాటా పవర్ రెన్యూవబుల్ లిమిటెడ్ ప్లాంటు, చింతా గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ప్రాజెక్టులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు పేర్కొన్నారు.తోటపల్లి బ్యారేజి నుంచి 24 ఎంసీఎం నీటిని ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. దీనితో పాటు ఎవాపరేషన్ లాసెస్‌కూ నీటిని కేటాయించినట్లు తెలిపారు. రిలయన్స్ కన్స్యూమర్ ప్రాడెక్ట్‌ల కింద కర్నూలు జిల్లాలో రూ.758 కోట్లతో ప్యాక్టరీ నెలకొల్పడానికి ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా 500 మందికి ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. టూరిజం పాలసీ ఒక గేమ్ ఛేంజర్ అందుకే దానిపై కేబినెట్ ప్రత్యేక దృష్టిపెట్టినట్లు చెప్పుకొచ్చారు. దాని కోసం ప్రత్యేకమైన ల్యాండ్ పార్సిల్స్ ఏర్పాటు చేయలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు.

# శ్రీశైల పుణ్యక్షేత్రానికి ప్రధాని మోదీ రాక

## ఏర్పాట్లపై కలెక్టర్ రాజకుమారి గణియా దృష్టి






విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 10-భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 16న శ్రీశైల పుణ్యక్షేత్రానికి విచ్చేయనున్న నేపథ్యంలో, ఆయన పర్యటనను ప్రతిష్ఠాత్మకంగా, ఎటువంటి లోపాలు లేకుండా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి అప్పగించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ప్రధానమంత్రి పర్యటనకు సంబంధించి సున్నిపెంటలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ పనులను అత్యవసరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. హెలిప్యాడ్ నుండి ప్రధానమంత్రి పర్యటించే ప్రదేశాల దాకా రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, లైటింగ్, పార్కింగ్ వంటి అన్ని అంశాల్లో చిత్తశుద్ధితో పనిచేయాలని పేర్కొన్నారు.పర్యటన సమయంలో గ్రీన్ రూమ్‌లో ప్రధానమంత్రి కార్యాలయంలో లభించే సదుపాయాలు సమానంగా ఉండేలా పంచాయతీరాజ్ ఇంజినీర్లు ఏర్పాట్లు చేయాలని సూచించారు. అత్యవసర వైద్య సేవలకు నిపుణులైన వైద్యుల బృందాలను నియమించి, అంబులెన్స్‌లు, అవసరమైన వైద్య పరికరాలు సిద్ధంగా ఉంచాలని జీజీహెచ్ సూపరింటెండెంట్, డీసీహెచ్ఎస్ అధికారులను ఆదేశించారు. భ్రమరాంబ గెస్ట్ హౌస్ మరియు దేవస్థాన పరిధిలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు..అలాగే పర్యటన ప్రాంతం అంతటా పారిశుద్ధ్య చర్యలు ముమ్మరంగా చేపట్టి, శుభ్రతతో సుందరంగా తీర్చిదిద్దాలని శానిటేషన్ అధికారులను సూచించారు. పార్కింగ్ స్థలాలు, బారికేడింగ్, తాగునీటి సరఫరా, భద్రతా ఏర్పాట్లు, రవాణా సౌకర్యాల సమన్వయం వంటి అంశాలను అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని పూర్తి చేయాలని ఆమె పేర్కొన్నారు.ప్రతి శాఖ నోడల్ అధికారిని నియమించి, రోజువారీ పురోగతి నివేదిక సమర్పించాలన్నారు. పర్యటన సమయంలో ఏ చిన్న లోపం చోటు చేసుకోకుండా, అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి పర్యవేక్షణ చేయాలని సూచించారు. “ఇది జిల్లాకు గౌరవకరమైన, ప్రతిష్ఠాత్మకమైన పర్యటన... శ్రీశైల దేవస్థాన పవిత్రతకు తగిన విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలి” అని కలెక్టర్ రాజకుమారి స్పష్టం చేశారు.ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాబుల్‌లో భారత రాయబార కార్యాలయం





ఢిల్లీ, అక్టోబర్ 10: ఆఫ్ఘనిస్తాన్‌లోని తాలిబన్ ప్రభుత్వంలో తాత్కాలిక విదేశాంగ శాఖ మంత్రిగా ఉన్న ఆమిర్‌ఖాన్ ముత్తాఖీతో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ భేటీ అయ్యారు. ఢిల్లీలో జరిగిన ఈ సమావేశంలో ఇరువురు నేతలు రెండు దేశాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబుల్‌లో భారత రాయబార కార్యాలయం మళ్లీ తెరుస్తామని ఈ సందర్భంగా జైశంకర్ ప్రకటించారు.ఉగ్రవాదాన్ని ఏరివేసేందుకు ఇరు దేశాలు కలిసి పోరాటం చేస్తాయని ఇరుదేశ విదేశాంగ నేతలు ప్రకటించారు. ఈ సందర్భంగా పాకిస్తాన్‌పై పరోక్షంగా విమర్శలు గుప్పించిన జైశంకర్.. సీమాంతర ఉగ్రవాదం పెంచి పోషిస్తున్న కొన్ని దేశాలకు త్వరలోనే తగిన బుద్ధి చెబుతామని వార్నింగ్ ఇచ్చారు.భారతదేశ భద్రతా సమస్యల పట్ల ఆఫ్ఘనిస్థాన్ చూపిస్తున్న సున్నితత్వాన్ని, సంఘీభావాన్ని భారత్ అభినందిస్తుందని జైశంకర్ పేర్కొన్నారు. ఇక, ఆఫ్ఘనిస్థాన్ ఎక్సలెన్సీ, వృద్ధి, శ్రేయస్సు పట్ల తమ దేశానికి నిబద్ధత ఉందని జైశంకర్ తెలిపారు. అయితే, రెండు దేశాలు ఎదుర్కొంటున్న సీమాంతర ఉగ్రవాదపు ఉమ్మడి ముప్పు వల్ల ఇవి ప్రమాదంలో ఉన్నాయని చెప్పుకొచ్చారు.అలాగే, ఆఫ్ఘనిస్తాన్ స్థిరత్వానికి భారతదేశం దీర్ఘకాలంగా మద్దతు ఇస్తుందని జైశంకర్ హామీ ఇచ్చారు. ఆఫ్ఘనిస్తాన్ సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతతో పాటు ఆ దేశ స్వాతంత్ర్యానికి తాము పూర్తిగా కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య సన్నిహిత సహకారం.. జాతీయ అభివృద్ధికి, అలాగే ప్రాంతీయ స్థిరత్వానికి దోహదపడుతుందని జైశంకర్ తెలిపారు.ఇలా ఉండగా, ఆఫ్ఘనిస్తాన్ రాజధాని కాబూల్ రాత్రి బాంబులతో దద్దరిల్లిన సంగతి తెలిసిందే. నగరంలోని అనేక చోట్ల రాత్రి పేలుళ్లు, కాల్పుల శబ్దాలు వినిపించాయి. మృతుల సంఖ్య ఇంకా వెల్లడించలేదు. ఈ వైమానిక దాడులు ఎవరు చేశారనే దానిపైనా స్పష్టత లేదు. గుర్తు తెలియని విమానాల ద్వారా వైమానిక దాడులు జరిగినట్టు సమాచారం.

# నంద్యాల విజయ డైరీలో సంచలనం: కోట్ల రూపాయల టాక్స్ ఎగవేతపై విజిలెన్స్ దాడులు

## భారీ అవినీతిపై ఉక్కుపాదం: రికార్డులు సీజ్, త్వరలోనే అరెస్టులు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 10:?నంద్యాలలోని విజయ డైరీలో జరుగుతున్న అవకతవకలు, భారీ ఆర్థిక అక్రమాలపై ఎట్టకేలకు ప్రభుత్వం గట్టి చర్యలకు దిగింది. విజయ డైరీ కార్యాలయాలపై విజిలెన్స్ అధికారులు శుక్రవారం ఉదయం మెరుపు దాడులు నిర్వహించి, సంచలనం సృష్టించారు. అవినీతికి సంబంధించిన కీలకమైన రికార్డులను సీజ్ చేసి, అధికారులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు.?రూ. కోట్ల టాక్స్ ఎగవేతపై దృష్టి?ఈ దాడుల్లో ముఖ్యంగా నెయ్యి విక్రయాలపై గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వానికి చెల్లించాల్సిన కోట్ల రూపాయల టాక్స్‌లో భారీ గందరగోళం ఉన్నట్టు ప్రాథమిక సమాచారం! టాక్స్ ఎగవేత, లెక్కల్లో తేడాలపైనే విజిలెన్స్ ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది.?ఆడిటర్, అధికారులపై విచారణ?డైరీకి సంబంధించిన ఆడిటర్‌తో పాటు పలువురు కీలక అధికారులపై విజిలెన్స్ అధికారులు సాక్ష్యాధారాలతో విచారణను ప్రారంభించారు. విజయ డైరీలో జరిగిందని అనుమానిస్తున్న ఆర్థికపరమైన అవినీతి ఒక్కొక్కటి వెలుగులోకి తెచ్చేందుకు అధికారులు కసరత్తు మొదలుపెట్టారు.?ఈ మొత్తం వ్యవహారంలో ఉన్న అక్రమాలపై లోతైన విచారణ జరుగుతోందని, త్వరలోనే పెద్ద ఎత్తున అరెస్టులు, అవినీతి సొమ్ముతో కూడబెట్టిన ఆస్తుల స్వాధీనం జరిగే అవకాశాలు ఉన్నాయని విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం.?అవినీతిపై ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యలు కఠిన సందేశాన్ని పంపుతున్నాయి. అవినీతి ఎవరైనా సరే, ఉపేక్షించబోము అని ప్రభుత్వం స్పష్టంగా పేర్కొంది. ఈ దాడులు నంద్యాల విజయ డైరీ వర్గాల్లో తీవ్ర కలకలం రేపాయి. మరిన్ని వివరాలు విచారణ అనంతరం తెలియనున్నాయి




# ప్రధాన మంత్రి వర్యుల పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేయండి జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, అక్టోబర్ 10: ప్రధాన మంత్రి వర్యుల పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు..గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా నన్నూరు టోల్ గేట్ దగ్గర ఉన్న రాగమయూరి వద్ద పార్కింగ్, హెలిప్యాడ్, సభా ప్రాంగణం ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు..ఈ సందర్భంగా కలెక్టర్ హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలిస్తూ హెలిప్యాడ్ ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు.... టాయిలెట్ ల ఏర్పాటు త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు...రోడ్డు పై ఉన్న డివైడర్ ల దగ్గర ప్లాంటేషన్ పనుల గురించి కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను అడిగి తెలుసుకున్నారు.... పారిశుధ్యం పనులు బాగా జరగాలని, పారిశుధ్యం పనులలో ఎక్కడ కూడా నిర్లక్ష్యం కనపడకూడదని కలెక్టర్ డీపీఓ ను ఆదేశించారు...ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, ముఖ్యంగా శుభ్రత, తాగునీటి సదుపాయాలు పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.. సభ ప్రాంగణం వద్ద చేస్తున్న ఏర్పాట్ల గురించి కలెక్టర్ మాన్ సంస్థ ప్రతినిధులను ఆరా తీసి పలు సూచనలు ఇచ్చారు..జిల్లా కలెక్టర్ గారి వెంట ఎంఎల్ సి బిటి నాయుడు, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ బాబు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, అన్నమయ్య జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మంత్రాలయం ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, ఆలూరు ఇంచార్జి జ్యోతి, డి సి ఎం ఎస్ చైర్మన్ నాగేశ్వర యాదవ్, సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, తదితరులు పాల్గొన్నారు..




# సంపాదకీయం

శనివారం 11-10-2025

## మరి తమిళనాడులో 69% రిజర్వేషన్లు ఎలా

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం ఆపసోపాలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. న్యాయస్థానాల ముందు ఈ విషయంలో పోరాడాల్సిన పరిస్థితి ఉంది. ఇందుకు కారణం, ఇందిరా సాహ్నీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రధానమైనది. రిజర్వేషన్లు 50 శాతం మించడానికి వీలు లేదు అని ఆ కేసులో సుప్రీం ఇచ్చిన తీర్పు, తెలంగాణ ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న 42 శాతం రిజర్వేషన్ల అమలును మోకాలొడ్డుతోంది. అయితే, తమిళనాడు రాష్ట్రంలో మాత్రం 50 శాతం మించి రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. 1. తమిళనాడులో ప్రస్తుతం 69 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి. ఆ వివరాలు ఇలా ఉన్నాయి:2. వెనుకబడిన తరగతులు 30%(దీనిలో బీసీ ముస్లింలకు 3.5% అంతర్గత రిజర్వేషన్ ఉంది)3. అత్యంత వెనుకబడిన తరగతులు/డీనోటిఫైడ్ కమ్యూనిటీలు - 20%4. షెడ్యూల్డ్ కులాలు - 18%షెడ్యూల్డ్ తెగలు - 1% మొత్తం రిజర్వేషన్లు - 69%తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్ల అమలు వెనుక సుదీర్ఘమైన చరిత్ర ఉంది. అక్కడి సామాజిక న్యాయ పోరాటం, అక్కడి రాజకీయ నేతలలో ఉన్న సంకల్పం, చట్టపరమైన వ్యూహాలను వారు అనుసరించడం వల్ల 50 శాతం మించి రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యమైంది. ఈ పూర్వాపరాల్లోకి వెళితే, తమిళనాడుపై ద్రవిడ ఉద్యమ ప్రభావం అంతా ఇంతా కాదు. ఈ రిజర్వేషన్ల డిమాండ్ చరిత్ర 1920ల నుంచి ఉంది. దీని లక్ష్యం ఒక్కటే: బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో అధిక ప్రాధాన్యత కల్పించడం.భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మద్రాస్ రాష్ట్రంలో రిజర్వేషన్లు క్రమక్రమంగా పెరగడం ప్రారంభించాయి. 1971ల నాటికి అప్పటి డీఎంకే ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 25 శాతం నుంచి ఒక్కసారిగా 31 శాతానికి పెంచింది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు 16 నుంచి 18 శాతానికి పెంచింది. దీంతో 1971ల నాటికి తమిళనాడు రాష్ట్రంలో రిజర్వేషన్లు 49 శాతానికి చేరాయి. ఆ తర్వాత 1980ల నాటికి ఎంజీ రామచంద్రన్ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 31 శాతం నుంచి 50 శాతానికి పెంచడం జరిగింది. దీంతో బీసీ, ఎస్సీ, ఎస్టీల మొత్తం రిజర్వేషన్ల శాతం 68 శాతానికి చేరింది. ఆ తర్వాత 1989లో డీఎంకే ప్రభుత్వం గిరిజనులకు ప్రత్యేకంగా మరో 1 శాతం రిజర్వేషన్‌ను పెంచుతూ నిర్ణయం తీసుకుంది .( అంతకు ముందు ఎస్సీ,ఎస్టీలకు కలిపి రిజర్వేషన్లు ఉండేవి) ఇలా తమిళనాడులో రిజర్వేషన్ శాతం 69 శాతానికి చేరింది.అప్పటి వరకు 69 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తోన్న తమిళనాడు ప్రభుత్వానికి, 1992లో ఇందిరా సాహ్నీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (మండల్ కేసు) లో సుప్రీం కోర్టు చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చింది. అరుదైన, అసాధారణ పరిస్థితుల్లో తప్ప దేశంలో రిజర్వేషన్లు 50 శాతం దాటరాదని తీర్పులో పేర్కొంది. ఇది తమిళనాడులో అప్పటికే అమలు అవుతున్న 69 శాతం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉంది. అయితే, 69 శాతం రిజర్వేషన్లను యథావిధిగా అమలు చేసేందుకు తమిళనాడు రాజకీయ నేతలు రాజకీయ చతురతను ప్రదర్శించారు. నాటి తమిళనాడు సీఎం జయలలిత వ్యూహాత్మకమైన తీరులో వ్యవహరించింది.ఇందిరా సాహ్నీ కేసు తీర్పుతో తమిళనాడు రిజర్వేషన్లు ప్రమాదంలో పడ్డాయి. దీంతో జయలలిత ప్రభుత్వం తమిళనాడు రిజర్వేషన్ చట్టాన్ని తెచ్చింది. 1994 తమిళనాడు శాసన సభలో చట్టం - 45 ను ఆమోదించింది. ఈ చట్టం రాష్ట్రంలోని విద్య, ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు 69 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నది ప్రధాన లక్ష్యం. ఆ తర్వాత 69 శాతం రిజర్వేషన్ల అమలుకు రాజ్యాంగ రక్షణ కల్పించే దిశగా అడుగులు వేసింది. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో 69 శాతం రిజర్వేషన్ల అమలును జయలలిత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సాయంతో చేర్పించగలిగింది. ఇందుకు 1994లో 76వ రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్‌లో 69 శాతం తమిళనాడు రిజర్వేషన్ల అంశాన్ని చేర్చడం జరిగింది. ఈ షెడ్యూల్‌లో చేరిన చట్టాలపై న్యాయస్థానాలు సమీక్షించలేవు. ఇలా తమిళనాడు రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించబడింది. ఈ కారణంగా, రిజర్వేషన్లు 50 శాతం పరిమితి దాటకూడదని సుప్రీం తీర్పు ఇచ్చినప్పటికీ, తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి.రాజకీయ బేరసారాలు: ఈ రాజ్యాంగ సవరణను చేయించడానికి అప్పటి ముఖ్యమంత్రి జయలలిత, కేంద్రంలో పీవీ నరసింహారావు నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై గట్టి రాజకీయ ఒత్తిడి తీసుకొచ్చారు. తమిళనాడులో కాంగ్రెస్-ఏఐఏడీఎంకే కూటమి బలమైనదికావడంతో, ఈ రాజ్యాంగ సవరణకు అప్పటి కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇవ్వక తప్పలేదు. రాజకీయ అనివార్యత కారణంగానే 1994లో 76వ రాజ్యాంగ సవరణ చేసి తమిళనాడు రిజర్వేషన్ చట్టం ను 9వ షెడ్యూల్‌లో చేర్చడం జరిగింది.జయలలిత ఒత్తిడికి తలొగ్గిన పీవీ: 1991లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ - అన్నాడీఎంకే తమిళనాడులో పొత్తు పెట్టుకుని అద్భుత ఫలితాలను సాధించాయి. ఆ సమయంలో ప్రధానిగా ఉన్న పీవీ నరసింహారావు పార్లమెంట్‌లో తన ప్రభుత్వ మెజార్టీ కోసం అన్నాడీఎంకే మద్దతుపై ఆధారపడాల్సిన పరిస్థితి ఉంది. ఏ మాత్రం జయలలిత కినుక వహించినా తమిళనాడు రిజర్వేషన్ చట్టాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని జయలలిత పీవీపై తీవ్ర ఒత్తిడి తెచ్చింది.

## జోర్డాన్ లో చిక్కుకున్న గల్ఫ్ కార్మికులను వెంటనే స్వదేశానికి తీసుకురావాలి

**22 నెలలు గడిచినా కాంగ్రెస్ గల్ఫ్ పాలసీ, ఎన్నారై పాలసీకి అతి గతి లేదు**
**కనీసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటుకు దిక్కులేదు**
**హరీష్ రావు**

హైదరాబాద్ అక్టోబరు 10, జోర్డాన్ లో చిక్కుకున్న గల్ఫ్ కార్మికులను వెంటనే స్వదేశానికి తీసుకురావాలి. 22 నెలలు గడిచినా కాంగ్రెస్ గల్ఫ్ పాలసీ, ఎన్నారై పాలసీకి అతి గతి లేదు. కనీసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటుకు దిక్కులేదని మా జీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు, బిఆర్ఎస్ పాలనలో వలసలు వాపస్, కాంగ్రెస్ పాలనలో వలసలు మొదలు అయ్యాయి. సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు



జోర్డాన్ లో చిక్కుకున్న 12 మంది గల్ఫ్ కార్మికులను వెనక్కి రప్పించాలని అయన అన్నారు.ఉపాధి కోసం వెళ్లి జోర్డాన్ లో చిక్కుకున్న 12 మంది వలస కార్మికుల ఆవేదనను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గం. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా, గల్ఫ్ బాధితులకు భరోసా ఇవ్వాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తుండటం సిగ్గుచేటు. నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్, జగిత్యాల, సిద్దిపేటకు చెందిన గల్ఫ్ కార్మికులు దేశం కాని దేశంలో బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు.అక్కడే ఉండి బతికేందుకు చేతిలో డబ్బులు లేక, కంపెనీ అనుమతి ఇవ్వకపోవడంతో తిరిగి స్వదేశానికి రాలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు లేదా? బిఆర్ఎస్ పాలనలో వలసలు వాపస్ అయితే, ఇప్పుడు వలసలు మళ్లా మొదలయ్యాయి. కాంగ్రెస్ పాలనలో ఉపాధి, ఉద్యోగాలు కరువై ఎడారి ప్రాంతాలకు వలస పట్టే దుస్థితి వచ్చింది.అన్ని వర్గాల ప్రజలను మోసం చేసినట్లే.. కాంగ్రెస్ పార్టీ వలస కార్మికుల కుటుంబాలను సైతం దారుణంగా వంచించిందని అయన అన్నారు

## ఆడలేక మద్దెల ఓడినట్టుగా ఉంది కాంగ్రెస్ పార్టీ వ్యవహారం : పూల రవీందర్

కొత్తగూడెం అర్బన్, అక్టోబర్ 10 : బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న కుటిల బుద్ధిని మాల మహానాడు తీవ్రంగా ఖండిస్తుందని, కాంగ్రెస్ పార్టీ ఆడ లేక మద్దెల ఓడినట్టు అనే సామెత చందంగా ఉందని మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ అన్నారు. బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం అవలంభిస్తున్న తీరును నిరసిస్తూ పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టి మాట్లాడారు. ఎవరూ అడగక ముందే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తానని ఆశ పెట్టి అది ఇప్పుడు రాజ్యాంగబద్ధంగా కుదిరే పరిస్థితి లేకపోయేసరికి తాము బీసీలకు రిజర్వేషన్ 42 శాతం ఇస్తున్నాం గాని, హైకోర్టు, ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని దొంగ నాటకాలు ఆడుతున్నట్లు మండిపడ్డారు.అలవి గాని హామీలు ఇచ్చి గద్దనెక్కిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకుండా, కులాల మధ్య చిచ్చు పెడుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ చేసి మాల, మాదిగల మధ్య చిచ్చు పెట్టి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్న మాలలను నట్టేట ముంచిందని ధ్వజమెత్తారు. కనీసం



మాదిగలైనా కాంగ్రెస్ పార్టీకి సపోర్టుగా ఉంటారనుకుంటే మందకృష్ణ మాదిగ మాదిగలదరిని బిజెపికి సపోర్ట్ చేయమని డప్పు పట్టుకుని చాటింపు వేస్తున్నట్లు తెలిపాడు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీకి కులం చెడ్డా సుఖం దక్కలేదన్నారు. అదేవిధంగా ఇప్పుడు ఎస్టీలలోకెళ్లి లంబాడ సామాజిక వర్గాన్ని తీసివేయాలని అటు లంబాడ, కోయల మధ్య చిచ్చు పెట్టిందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఇప్పుడు ఉన్నఫలంగా స్థానిక సంస్థల ఎన్నికలకు పోతే కాంగ్రెస్ పార్టీ చిత్తుచిత్తుగా ఓడిపోతుందని భయంతో, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అనే నాటకాన్ని ముందుకు తీసుకువచ్చి డ్రామాలాడుతూ ఎన్నికలు వాయిదా వేయించుకోవాలనే కుట్రలో భాగంగా బీసీలను పావులుగా వాడుకుంటున్నారన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో దళిత, గిరిజన, బహుజన వాదులందరూ కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లెల రామనాథం, తాండ్ర వెంకటేశ్వర్లు, అంకినీటి ప్రసాద్, ఎం.భిక్షపతి, జి.నాగయ్య, రామాచారి, లక్ష్మణ్, సర్వేష్, తమ్మిశెట్టి నాగేంద్రబాబు, పీఎన్ మూర్తి, ద్విపాద సత్యనారాయణ, దళిత, గిరిజన, బహుజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పాక్‌కు భారీ షాక్ ఇచ్చిన యూఎస్.. ఆ మిస్సైల్స్ సరఫరాకు నో..!

దాయాది దేశం పాకిస్తాన్‌కు భారీ షాక్ తగిలింది. అత్యాధునిక మిస్సైల్స్‌ను సరఫరా చేసేందుకు అమెరికా నిరాకరించింది. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. పాకిస్తాన్‌కు కొన్ని ఆయుధాలు, సామగ్రి సరఫరా చేస్తామని.. అయితే, కొత్త ఆయుధాలను మాత్రం సరఫరా చేయబోమని అగ్రరాజ్యం స్పష్టం చేసింది. పాక్‌కు ఆధునిక అడ్వాన్స్‌డ్ మీడియం రేంజ్ ఎయిర్-టు-ఎయిర్ క్షిపణులను అందిస్తుందని పలు నివేదికలు తెలిపాయి. తాజాగా ఈ వార్తలను యూఎస్ ఖండించింది. ఈ మేరకు అమెరికా రాయబార కార్యాలయంలో ఓ ప్రకటన విడుదల చేసింది.సెప్టెంబర్ 30న యుద్ధ విభాగం పాక్‌తో సహా అనేక దేశాలకు ఆయుధాలు, సామగ్రి అమ్ముతున్నట్లుగా ప్రకటించింది.



పలు మీడియా నివేదికలు మాత్రం అమ్రామ్ (ఒంఖీంంం) మిస్సైల్స్‌ను పాకిస్తాన్‌కు సరఫరా చేస్తారని పేర్కొన్నాయి. అయితే, పాక్ సైనిక ప్రస్తుత సామర్థ్యాలను పెంచే ప్రణాళిక ఏం లేదని తాజాగా యుూఎస్ తేల్చి చెప్పింది. పాక్‌కు అమ్రామ్ మిస్సైల్స్‌ను అమ్మకాన్ని యూఎస్ యుద్ధ విభాగం ఆమోదించిందని అనేక పాకిస్తాన్ మీడియా ఛానెల్స్‌ను సైతం పేర్కొనడం గమనార్హం. టక్సన్, అరిజోనాలో ఉన్న రేథియాన్ కంపెనీ పాకిస్తాన్‌కు అధునాతన క్షిపణులను సరఫరా చేస్తుందని ఓ నివేదిక పేర్కొంది. ఈ నివేదికలను పాకిస్తాన్ వైమానిక దళం సైనిక సామర్థ్యాలను పెంచే చర్యగా భావించగా.. తాజాగా అమెరికా అలాంటి ప్రణాళికలు లేవని స్పష్టం చేసింది. పాకిస్తాన్ ఈ-16 ఫైటర్ జెట్‌ల కోసం 2007లో అమెరికా నుంచి 700 అమ్రామ్ మిస్సైల్‌ను తీసుకుంది.ఆ సమయంలో ఇది ఎయిర్-టు-ఎయిర్ అమ్రామ్ మిస్సైల్స్ కోసం అతిపెద్ద అంతర్జాతీయ ఆర్డర్. పాకిస్తాన్ ప్రధాన మంత్రి షాబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ సెప్టెంబర్‌లో వైట్ హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలిసినప్పుడు కొత్త ఒప్పందంపై ప్రచారం జరిగింది. యూఎస్ ఎయిర్ ఫోర్స్ ప్రకారం.. ఈ ఈ మిస్సైల్ ప్రత్యేక లక్షణం దాని టార్గెట్-లాక్ సామర్థ్యం దీని సొంతం. ఇది సూపర్‌సోనిక్ వేగంతో ప్రయాణించి, కంటి రెప్పపాటులో తన లక్ష్యాన్ని ధ్వంసం చేస్తుంది. దీనిని సెప్టెంబర్ 1991లో యూఎస్ సైన్యంలో చేర్చారు. హ్యూస్ ఎయిర్‌క్రాఫ్ట్ కంపెనీ, రేథియాన్ సంయుక్తంగా తయారు చేస్తున్నాయి.

## హైకోర్టు స్టే పై సుప్రీంలో న్యాయ పోరాటం చేయాలి : జూకంటి ప్రవీణ్ కుమార్



రాజాపేట, అక్టోబర్ 10 : బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లపై హైకోర్టు విధించిన స్టే ను ఎత్తివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ అన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నంబర్ 9పై హైకోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాజాపేట మండల కేంద్రంలోని గాంధీ కూడలిలో బీసీ నేతలు ఫ్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు ఒక్క శాతం తగ్గినా రాష్ట్రంలో ప్రళయమే సృష్టిస్తామని హెచ్చరించారు.కోర్టులను అడ్డం పెట్టుకుని బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవాలని కుట్రలు పన్నితే బీసీల ఆగ్రహాన్ని గురికాక తప్పదన్నారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పార్టీలకతీతంగా బీసీలంతా ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేశ్, సంధిల భాస్కర్ గౌడ్, దాచేపల్లి రాజు, సూరారం వెంకటేశ్, చిగుళ్ల బీరయ్య, కాకల్ల నవీన్, గౌర బక్కయ్య, వస్పరి సుధాకర్, అఖిలపక్ష నేతలు బొంగోని ఉప్పలయ్య, ఎర్ర గోకుల జస్వంత్, గుర్రం నరసింహులు, ఏమ్మ భాస్కర్, బిర్రు లవన్, గజ్జల రాజు, పాండవుల వెంకటేశ్ పాల్గొన్నారు.

## త్వరితగతిన భూ సమస్యలను పరిష్కరించాలి : అదనపు కలెక్టర్ నగేశ్



నిజాంపేట, అక్టోబర్10 : భూ భారతి రెవెన్యూ సదస్సులలో రైతుల నుంచి దరఖాస్తు రూపంలో స్వీకరించిన భూ సమస్యలను సిబ్బంది త్వరితగతిన పరిష్కరించాలని మెదక్ అదనపు కలెక్టర్ నగేశ్ తెలిపారు. శుక్రవారం ఆయన నిజాంపేట తహసీల్దార్ కార్యాలయంను సందర్శించి సిబ్బంది రిజిస్టర్ల నిర్వాహణ, నిర్వహించే విధుల పట్ల దిశనిర్దేశం చేశారు. పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు సైతం పరిష్కర మార్గం చూపాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐలు ప్రీతి, ఇమాద్, సీనియర్ అసిస్టెంట్ రమేశ్, సిబ్బంది ఉన్నారు.

## 'నోబెల్' గ్రహీతలకు ఎంత ప్రైజ్‌మనీ వస్తుందో తెలుసా.. ఆసక్తికర విశేషాలు మీకోసం..

ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక అవార్డుల్లో నోబెల్ బహుమతి ఒకటి. ఈ బహుమతిని పొందేందుకు ఎంతోమంది ఎదురుచూస్తుంటారు. అయితే, అందరికీ అది వరించదు. ప్రస్తుతం 2025 సంవత్సరానికి గానూ ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారాల ప్రకటన కొనసాగుతోంది. ఇప్పటికే వైద్య, భౌతిక, రసాయన శాస్త్రం, లిటరేచర్‌లో పురస్కారాలను స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇవాళ నోబెల్ శాంతి బహుమతిని కూడా ప్రకటించింది. వెనెజువెలా దేశానికి చెందిన మరియా కొరీనా మచాడో కు 'శాంతి' పురస్కారం వరించింది. అయితే, ఈ ప్రతిష్టాత్మక అవార్డు గ్రహీతలకు అందే నగదు గురించి తెలుసుకునేందుకు చాలా మంది ఆసక్తి చూపుతున్నారు.నోబెల్ శాంతి బహుమతి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం.. స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ (ఒశ్రీటతీవట ఔనీఎవశ్రీ) పేరు మీదుగా ప్రపంచంలో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఏటా ఈ అవార్డును ప్రదానం చేస్తోన్న విషయం తెలిసిందే. 1896లో ఆల్‌ఫ్రెడ్ నెబెల్ మరణించగా.. 1901 నుంచి ఆయన జ్ఞపకార్థం ఆయన ట్రస్ట్ ద్వారా ఈ అవార్డులను ప్రదానం చేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మానవజాతికి గొప్ప ప్రయోజనం చేకూర్చిన వ్యక్తులు, సంస్థలను ఈ పురస్కారంతో సత్కరిస్తున్నారు. అవార్డు గ్రహీతలకు 11 లక్షల స్వీడిష్ క్రోనర్ (10 లక్షల డాలర్లు) నగదు అందుతుంది.ఇక ఈ అవార్డులను మొత్తం ఆరు విభాగాల్లో ప్రకటిస్తున్నారు. వైద్య, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, లిటరేచర్, శాంతి, సాహిత్యం విభాగాల్లో మానవాళికి ప్రయోజనం చేకూర్చిన వారికి ఏటా ఈ బహుమతులను ప్రదానం చేస్తూ వస్తున్నారు. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి రోజైన డిసెంబర్ 10న విజేతలకు అవార్డులను అందజేస్తారు. నోబెల్ ప్రైజ్ గ్రహీతలకు బహుమతితోపాటూ పతకం, డిప్లొమా (సర్టిఫికెట్) కూడా అందజేస్తారు.నోబెల్ శాంతి బహుమతి పతకాన్ని నార్వేజియన్ శిల్పి గుస్తాన్ విజెలాండఖ, స్వీడిష్‌కి చెందిన ఎరిక్ లిండ్‌బర్గ్ సహకారంతో రూపొందించారు. దీన్ని మొదటిసారిగా 1902లో అవార్డు ప్రదానోత్సవానికి ఉపయోగించారు. తొలుత ఈ పతకాన్ని 23 క్యారెట్ల బంగారంతో తయారు చేసేవారు. దాని బరువు 192 గ్రాములుగా ఉండేది. ఆ తర్వాత 1980లో కొన్ని మార్పులు చేశారు. పతకాన్ని 18 క్యారెట్ల బంగారంగా మార్చారు. అంతేకాదు దాని బరువుని 192 గ్రాముల నుంచి 196 గ్రాములకు పెంచారు. ఇక ఈ పతకం ముందు భాగంలో ఆల్‌ఫ్రెడ్ నోబెల్ బొమ్మ ఉంటుంది. ఆ బొమ్మ చుట్టూ నోబెల్ పేరు, ఇతర వివరాలు ఉంటాయి. వెనుక భాగంలో ముగ్గురు వ్యక్తులు ఆలింగనం చేసుకుంటున్నట్లుగా దీన్ని రూపొందించారు.

# సంక్రాంతి నాటికి డీఎస్సీ...

విజయవాడ, అక్టోబరు 10,ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న వారికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరో గుడ్ న్యూస్ చెప్పారు. పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, కళాశాల విద్య ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన డీఎస్సీ జనవరిలో నిర్వహించబోతున్నట్టు వెల్లడించారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏటా డీఎస్సీ, టెట్ ఉంటాయని పునరుద్ఘాటించారు. ప్రతిఏటా డిఎస్సీ ద్వారా టీచర్ పోస్టుల భర్తీకి ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నామని మంత్రి నారా లోకేష్ మరోసారి ప్రకటించారు. ఈ ఏడాది నవంబర్ చివరి వారంలో టెట్, 2026 జనవరిలో డీఎస్సీ నోటిఫికేషన్, మార్చిలో డిఎస్సీ నిర్వహించి, టీచర్ పోస్టులను భర్తీకి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. టెట్, డిఎస్సీలకు అభ్యర్థులంతా సన్నద్ధం కావాలి సూచించారు. కొత్త డిఎస్సీ నిర్వహణ తర్వాత వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి కొత్త ఉపాధ్యాయులు విధుల్లో చేరేలా ప్రణాళిక అమలు చేస్తామన్నారు లోకేష్. 2026 జనవరిలో నోటిఫికేషన్, మార్చిలో డిఎస్సీ, స్పెషల్ డిఎస్సీ నిర్వహిస్తామన్నారు. విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలపై లక్ష్యసాధనకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అన్నారు. బేస్ లైన్ టెస్ట్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 78మంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను మెరుగైన విద్యాప్రమాణాలపై అధ్యయనానికి సింగపూర్ పర్యటనకు పంపించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. మెగా డీఎస్సీ పేరుతో ఇప్పటికే ఈ ఏడాది ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. కొత్త రిజర్వేషన్లు అమలులోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. ఏప్రిల్ 20న 16వేలకుపైగా పోస్టులతో తొలి నోటిఫికేషన్ ఇచ్చింది. చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తొలి రోజే డీఎస్సీ నియామక నోటిఫికేషన్ విడుదలకు సంబంధించి సంతకం చేశారు. కానీ రిజర్వేషన్ల అంశం ఇతర న్యాయ సమస్యలను పరిష్కరించుకొని ఏప్రిల్‌లో నోటిఫికేషన్ వచ్చింది. ఏప్రిల్‌లో వచ్చిన నోటిఫికేషన్‌కు జూన్‌లో పరీక్షలు పెట్టారు. నెల రోజుల పాటు పరీక్షలు నిర్వహించారు. అక్కడికి నెల రోజుల తర్వాత ఫలితాలు విడుదల చేసి నియామక ప్రక్రియను కూడా పూర్తి చేశారు. అమరావతిలో వేడుకగా కొత్త ఉపాధ్యాయులకు నియామక పత్రాలను కూడా అందజే?శారు. ఆ టైంలోనే ఏటా డీఎస్సీ ఉంటుందని నవంబర్‌లో టెట్ నోటిఫికేషన్ వేస్తున్నామని మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అన్నట్టుగానే అందుకు తగ్గ కార్యచరణ చేపట్టాలని అధికారులకు మంత్రి నారా లోకేష్ ఆదేశాలు జారీ చేశారు. మొన్న నోటిఫికేషన్‌లో మిగిలిన పోస్టులు, ఇంకా వివిధ పాఠశాలల్లో ఉన్న ఖాళీల గుర్తించాల్సి ఉంది. ఈసారి భారీ స్థాయిలో పోస్టులు ఉండకపోవచ్చని అధికారులు చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగులకు త్వరలోనే గుడ్‌న్యూస్ అందించే అవకాశం ఉంది. ఈ మేరకు రాష్ట్రంలో పోలీసు డిపార్ట్‌మెంట్‌లో ఉన్న ఖాళీలను భర్తి చేసేందుకు ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ విభాగాల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. సివిల్, ఆర్మ్‌డ్ రిజర్వు, స్పెషల్ ఆర్మ్‌డ్ రిజర్వు, ఏపీఎస్సీ, సీపీఎల్, పీటీఓ, కమ్యూనికేషన్స్‌లో.. ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే పోలీసు విభాగంలో ఖాళీల వివరాలకు సంబంధించిన లేఖను ఇప్పటికే డీజీపీ.. ప్రభుత్వానికి పంపించారు. ఆ వివరాలు పరిశీలించిన తర్వాత ప్రభుత్వం అనుమతి ఇస్తే.. పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది.రాష్ట్ర ప్రభుత్వానికి డీజీపీ కార్యాలయం పంపించిన లేఖలో ఖాళీల వివరాలను ప్రస్తావించింది. ఈ ఏడాది? ఆగస్టు 31వ తేదీ వరకు ఉన్న ఖాళీలని అందులో వెల్లడించారు. దాని ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ పోలీసు విభాగంలో.. సివిల్ పోలీస్ ఫోర్స్‌లో 315 ఎస్సైలు, 3580 సివిల్ కానిస్టేబుల్, 96 ఆర్ఎస్ఐ, 2520 ఏపీఎస్పీ కానిస్టేబుళ్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపింది. ఈ పోస్టుల నియామకాలకు అనుమతించాలని విజ్ఞప్తి చేసింది. అయితే ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తే.. రాష్ట్రంలో పోలీస్ ఉద్యోగాల రిక్రూట్‌మెంట్‌కు నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది.ఆంధ్రప్రదేశ్‌లో రోజురోజుకూ నేరాలు పెరుగుతున్నాయని ప్రభుత్వానికి రాసిన లేఖలో డీజీపీ పేర్కొ?న్నారు. నేరగాళ్లు కొత్త పద్ధతుల్లో నేరాలు పాల్పడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను పటిష్టం చేయాలంటే.. పోలీస్ ఫోర్స్ అవసరమని అన్నారు. అందుకోసం ఖాళీలను సాధ్యమైనంత త్వరగా భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ ఇచ్చేందుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా నిరుద్యోగుల గరిష్ఠ వయోపరిమితి పెంచింది. న్-యూనిఫాం సర్వీస్‌ల్లో పోస్టులకు.. గరిష్ఠ వయోపరిమితిని 34 నుంచి 42 ఏళ్లకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. దీని ప్రకారం.. ఇప్పుడు 42 ఏళ్ల వరకు కూడా ఈ ఉద్యోగాలకు అప్లై చేసుకోవచ్చు.యూనిఫాం పోస్టులకు రెండేళ్లు వయోపరిమితి పెంచింది. ఈ సడలింపు వచ్చే ఏడాది సెప్టెంబర్ 30 వరకు వర్తించనున్నట్లు తెలిపింది. ఏపీపీఎస్సీ, ఇతర నియామక సంస్థల ద్వారా జరిగే నియామకాలకు ఇది వర్తిస్తుందని సర్కార్ పేర్కొంది. అయితే ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో చాలా మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడనున్నాయి. అందులో ముఖ్యంగా, వయసు కారణంగా ఉగ్యోగాలు అనర్హులుగా ఉన్నవారు.. ఈ వయోపరిమితి పెంపుతో మళ్లీ దరఖాస్తు చేసుకో వచ్చు. అలాంటి వారికి ఇది ఒక గొప్ప అవకాశం అని చెప్పాలి.

# వైసీపికి కొత్త వ్యూహకర్తలు



విజయవాడ, అక్టోబరు 10, 2024 ఎన్నికల్లో ఎదురైన పరాజయం తర్వాత, జగన్ ఇప్పుడు పూర్తిగా కొత్త దిశలో ఆలోచిస్తూ, పార్టీ పునరుద్ధరణకు చర్యలు ప్రారంభించారు. గతంలో చేసిన పొరపాట్లను సరిదిద్దుకుంటూ, ప్రజల మధ్య తిరిగి విశ్వాసం పొందాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ దిశగా ఆయన కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోవడం రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీసింది.తాజా సమాచారం ప్రకారం, జగన్ తన పార్టీకి కొత్త వ్యూహకర్తను నియమించే నిర్ణయం తీసుకున్నారు. గతంలో ఐ-ప్యాక్ బృందంలో ప్రశాంత్ కిశోర్ తో కలిసి పనిచేసిన ఒక అనుభవజ్ఞుడు ఇప్పుడు వైఎస్ఆర్‌సీపీకి కన్సల్టెంట్‌గా బాధ్యతలు స్వీకరించబోతున్నాడు. ఈ ఒప్పందం 2029 ఎన్నికల వరకు కొనసాగనున్నట్లు తెలుస్తోంది. 2019లో ప్రశాంత్ కిశోర్ సూచనలతో భారీ విజయం సాధించిన జగన్, ఇప్పుడు అదే అనుభవాన్ని మరో వ్యూహకర్త ద్వారా వినియోగించుకోవాలని భావిస్తున్నారు.జగన్ దృష్టి ఇప్పుడు పూర్తిగా పార్టీ కేడర్ బలోపేతంపైనే ఉంది. క్షేత్ర స్థాయిలో కార్యకర్తలతో ప్రత్యక్షంగా కలుసుకోవడం, నాయకుల మధ్య సమన్వయం పెంపొందించడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ కొత్త వ్యూహం కింద, ఆయన త్వరలో ప్రజల్లోకి వెళ్లే ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలముందు ఎండగట్టే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పీపీపీవిధానంలో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయాలనే నిర్ణయంపై జగన్ ఇప్పటికే తీవ్ర విమర్శలు చేశారు.ఇదే సమయంలో అధికార కూటమి కూడా తన వ్యూహాలను మరింత బలంగా మలుచుకుంటోంది. ప్రశాంత్ కిశోర్, రాబిన్ శర్మ వంటి వ్యూహకర్తలు టీడీపీ?జనసేన?బీజేపీ కూటమికి మార్గనిర్దేశం చేస్తున్నట్లు సమాచారం. దీంతో జగన్ కొత్త వ్యూహకర్త, కూటమి వ్యూహకర్తల మధ్య ఆలోచనా పోరు ఆసక్తికరంగా మారనుంది.ఈ చర్యలన్నీ 2029 సార్వత్రిక ఎన్నికల దిశగా జగన్ తీసుకుంటున్న సన్నాహక క్రమంలో భాగంగా కనిపిస్తున్నాయి. పార్టీ పునరుత్థానం కోసం తీసుకుంటున్న ఈ వ్యూహాత్మక అడుగులు విజయవంతమైతే, రాష్ట్ర రాజకీయ సమీకరణాల్లో పెద్ద మార్పులు చోటుచేసుకోవచ్చు. ప్రజల్లో తిరిగి పట్టు సాధించడం, వైఎస్ఆర్‌సీపీకి నూతన ఉత్సాహాన్ని నింపడం జగన్ ప్రధాన లక్ష్యం. రాబోయే నెలల్లో ఆయన నిర్ణయాలు, కొత్త వ్యూహకర్త సూచనలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చలకు దారి తీసే అవకాశం ఉంది.మరో వైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఐప్యాక్ సేవలందిస్తోంది. రుషిరాజ్ సింగ్ నేతృత్వంలోని ఈ బృందం వైసీపీకి ఎన్నికల వ్యూహాన్ని.. రాజకీయ సలహాలను అందిస్తూ వచ్చింది. అయితే 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణంగా ఓడిపోయింది. దాని వెనుక ఐప్యాక్ టీం ఫెయిల్యూర్ ఉన్నట్లు సొంత పార్టీ నేతలే ఆరోపణలు చేశారు. దీంతో జగన్మోహన్ రెడ్డి ఐప్యాక్ టీం కు గుడ్ బై చెబుతారని ప్రచారం నడిచింది. కానీ ఇప్పటికీ ఐ ప్యాక్ టీం సేవలే కొనసాగిస్తూ వస్తున్నారు. అయితే తాజాగా మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఐప్యాక్ బృందం నాయకత్వం మారనున్నట్లు ప్రచారం సాగుతోంది. రిషి రాజ్ సింగ్ స్థానంలో ప్రశాంత్ కిషోర్ ప్రధాన సన్నిహితుడు రానున్నట్లు టాక్ నడుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో ప్రశాంత్ కిషోర్ కు విడదీయరాని బంధం. 2014 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు ముంగిట వరకు వచ్చి ఆగిపోయింది. 67 సీట్లతో సరిపెట్టుకుంది. ఈ తరుణంలో జగన్మోహన్ రెడ్డి ఎన్నికల వ్యూహకర్త కోసం అన్వేషించారు. ఎన్నికల వ్యూహంలో ఆరితేరిన ప్రశాంత్ కిషోర్ ను వ్యూహకర్తగా పెట్టుకున్నారు. 2018లో పాదయాత్ర సమయంలోనే పార్టీ శ్రేణులకు స్వయంగా పరిచయం చేశారు ప్రశాంత్ కిషోర్ ను జగన్మోహన్ రెడ్డి. అది మొదలు 2019 ఎన్నికల్లో అఖండ మెజారిటీతో విజయం సాధించే వరకు వారి జర్నీ కొనసాగింది. కానీ అకస్మాత్తుగా ఎన్నికల వ్యూహకర్త నుంచి రాజకీయవేత్తగా మారిపోయారు ప్రశాంత్ కిషోర్. అయినా సరే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం కూటమికి గౌరవ సలహాలు, సూచనలు అందించారు ప్రశాంత్ కిషోర్.ప్రస్తుతం బీహార్ రాజకీయాల్లో బిజీగా ఉన్నారు ప్రశాంత్ కిషోర్. మొన్న ఆ మధ్యన మంత్రి నారా లోకేష్ ఢిల్లీ వెళ్ళినప్పుడు ప్రశాంత్ కిషోర్ తో చర్చించారు. పలు అంశాలపై వారిద్దరూ మాట్లాడుకున్నారు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో ఇబ్బందుల్లో ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రశాంత్ కిషోర్ ను ఆశ్రయిస్తే.. తాను రాజకీయాల్లో బిజీగా ఉన్నానని.. తరువాత చూద్దామంటూ దాటవేత ధోరణి చూపించినట్లు తెలుస్తోంది. అయితే రుషిరాజ్ సింగ్ స్థానంలో ప్రశాంత్ కిషోర్ వేరే వ్యక్తి పేరును సూచించినట్లు సమాచారం. త్వరలో ఆయన ఐప్యాక్ బృందానికి సారథ్యం వహిస్తారని కూడా ప్రచారం నడుస్తోంది. దీనిపై త్వరలో క్లారిటీ రానున్నట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో?

## పవన్ నోట నిరాశజనకంగా మాటలు

కాకినాడ, అక్టోబరు 10, (న్యూస్ పల్స్) కొద్దీ రోజుల క్రితం ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం లోని ఉప్పాడ ప్రాంతంలో మత్స్యకారులు సముద్రపు నీరు ఫ్యాక్టరీల కారణంగా కలుషితం అవుతున్నాయని, చేపలు విషపూరితంగా మారిపోతున్నాయని, దీనిపై స్పష్టమైన విచారణ చేపట్టి, చర్యలు తీసుకోకపోతే మేము అసలు చేపలు పట్టడానికే వెళ్ళమని, పవన్ కళ్యాణ్ వచ్చి మాట్లాడాలి అంటూ పెద్ద ఎత్తున నిరసన తెలిపిన వీడియోలను మనమంతా చూసాము. ఈ విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ వెంటనే సమీక్ష నిర్వహించి, నేడు కాకినాడ జిల్లాలో పర్యటించి, ఉప్పాడ లో బహిరంగ సభని ఏర్పాటు చేసి అక్కడి మత్స్యకారులతో మాట్లాడాడు. ఈ సందర్భంగా ఆయన ఇచ్చిన వాగ్దానాలు ఇప్పుడు సోషల్ మీడియా లో బాగా వైరల్ అయ్యాయి. పవన్ కళ్యాణ్ మాట ఇచ్చాడంటే, చేసి తీరుతాడు అంతే అంటూ ఈ వీడియోలను చూసిన ప్రతీ ఒక్కరు కామెంట్స్ చేస్తున్నారు.ఆయన మాట్లాడుతూ 'ఈరోజు ఉదయం కాకినాడ కలెక్టర్ గారితో ఈ సమస్య గురించి మాట్లాడాను. దాదాపుగా వంద మంది యువకుల నుండి ఏమి జరుగుతుందో తెలుసుకున్నాను. ఇది ఒక్క రోజులో తీరిపోయే సమస్య కాదు, కాబట్టి నాకు ఒక మూడు నెలలు సమయం ఇవ్వండి. దీని పరిష్కార మార్గం వెతుకుతాను, ఒక చక్కటి రూట్ మ్యాప్ తో మీ ముందుకొస్తాను, ఈ విషయం పై క్యాబినెట్ లో చర్చించడమే కాదు, అవసరమైతే అసెంబ్లీ లో కూడా చర్చిస్తాను. కాస్త సమయం ఇవ్వండి' అంటూ చెప్పుకొచ్చాడు. ఇంకా ఆయన మాట్లాడుతూ 'ఉప్పాడ సముద్ర తీరం చుట్టూ రేటెన్షన్ వాల్ కట్టించడానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కాకపోతే ఈ వాల్ కోసం 350 కోట్ల రూపాయిలు కేంద్రం నుండి విడుదల అవ్వాలి. ఇప్పటికే రెండు సార్లు దీనిపై చర్చించారు, రేపు మూడవసారి చర్చించబోతున్నారు'.'కేంద్రం ఆమోదం అయితే తెలిపింది కానీ, 250 కోట్లు ఇవ్వాలా?, లేకపోతే 350 కోట్లు ఇవ్వాల్సిందేనా అనే విషయం పై మాత్రం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

## బీజేపీలోకి పెద్దిరెడ్డి ఫ్యామిలీ

తిరుపతి, అక్టోబరు 10, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలమైన కుటుంబం గుడ్ బై చెబుతుందా? కమలం గూటికి చేరుతుందా? బిజెపిలో చేరాల్సిన అనివార్య పరిస్థితి ఎదురయిందా? ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇప్పుడు దీని పైనే చర్చ నడుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక వెలుగు వెలిగిన కుటుంబం ఇప్పుడు కేసుల్లో చిక్కుకుంది. వాటి నుంచి బయటపడాలంటే అధికార పార్టీలోకి వెళ్లడం ఒక్కటే మార్గం. ఆపై సొంత పార్టీ అధినేత నుంచి ఆశించిన స్థాయిలో సహకారం లభించకపోవడంతో.. ఆ కుటుంబం బిజెపిలో చేరేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఏపీలో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్. ఇంతకీ ఆ ఫ్యామిలీ ఏదంటే పెద్దిరెడ్డి. ఇటీవల పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జైలు నుంచి బయటకు వచ్చారు. అయితే అదే మిథున్ రెడ్డిని ఇప్పుడు కేంద్రం ఐక్యరాజ్యసమితి సమావేశాలకు పంపిస్తుండడం ఈ అనుమానాలకు బలం చేకూరుస్తోంది.కూటమి( అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో దూకుడుగా వ్యవహరించిన నేతలకు కేసుల ఇబ్బందులు తప్పడం లేదు. చివరకు సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలను చేసిన వారిని సైతం విడిచిపెట్టలేదు. ఈ పరిస్థితుల్లో రాయలసీమను తన ఆధీనంలో ఉంచుకొని పాలించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఆయనపై రకరకాల కేసులు నమోదు అయ్యాయి. మరోవైపు మద్యం కుంభకోణం కేసులో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు.. మిధున్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. రెండు నెలల పాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు. ఇటీవల ఆయనకు బెయిల్ లభించింది.అయితే పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి జైల్లో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి కనీసం పరామర్శించలేదు. బెయిల్ పై బయటకు వచ్చిన మిధున్ రెడ్డి జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు ఇష్టపడలేదు. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో వైసిపి ఓటమిపై పోస్టుమార్టం నిర్వహించారు జగన్మోహన్ రెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది కానీ.. పెద్దిరెడ్డి కుటుంబం ఎలా గెలిచింది అన్నదానిపై జగన్మోహన్ రెడ్డి విస్మయం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఆ సమయంలోనే టిడిపి తో పెద్దిరెడ్డి కుమ్మక్కయ్యారా? అన్న అనుమానాలు కూడా బయటపడ్డాయి. అటు తరువాత ఆ వివాదం ముగిసింది. అయితే అసెంబ్లీకి వైసిపి ఎమ్మెల్యేల హాజరు విషయంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి లీడ్ తీసుకోవాలని జగన్ సూచించారు. అందుకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఒప్పుకోలేదు. అప్పటినుంచి జగన్లో అనుమానాలు మరింత పెరిగాయి అన్న ప్రచారం సాగుతోంది.ఐక్యరాజ్యసమితి సమావేశాలకు బిజెపి ఎంపీ పురందేశ్వరి నేతృత్వంలో అన్ని పార్టీల పార్లమెంటు సభ్యులను ఎంపిక చేశారు. అయితే ఏపీ నుంచి ఆ బృందంలో వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి కూడా ఉన్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం నుంచి అభ్యంతరాలు వచ్చినా బిజెపి పెద్దలు మాత్రం మిధున్ రెడ్డిని ఎంపిక చేశారు.

## నవంబర్ నుంచి బంగారం తవ్వకాలు..

కర్నూలు, అక్టోబరు 10, రాయి రాయి అన్నది ఒకనాటికి రత్నమవునురా. బంగారం లాంటి ఈ మాట ఇప్పుడు రాయలసీమలో బంగారం ఉత్పత్తికి బాటలేసింది. ఇన్నాళ్లు నెర్రలు బాసిన నేలలో ఇప్పుడు ఇక కనకధారే. అవును.. కరువుకు కేరాఫ్‌గా నిలిచిన కర్నూలు సీమ ఇప్పుడు ఆత్మనిర్భర్ భారత్‌కు సిరుల సిగ కాబోతోంది. కర్నాటక గోల్డ్ ఫీల్డ్‌ను మించి తుగ్గలి మండలంలో జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్ట్‌లో భారీ మైనింగ్‌కు రంగం సిద్ధమైంది. దేశంలోనే మొట్ట మొదటి అతిపెద్ద ప్రవేటు గోల్డ్ మైన్‌గా కర్నూలు రికార్డు క్రియేట్ చేయబోతుంది. తుగ్గలి మండలం బొల్లవానిపల్లి గ్రామంలో గోల్డ్ మైనింగ్ ప్రారంభిస్తున్నట్టు జియో మైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రకటించింది. పసిడి ధరలు రికార్డు స్థాయిలో ఆకాశన్నంటుతున్న వేళ డెఫినెట్‌గా ఇది బంగారంలాంటి మాటే. స్వాతంత్ర్యం వచ్చాక ఇప్పటి వరకు దేశంలో అతిపెద్ద ఫస్ట్ ప్రయివేటు గోల్డ్ మైన్ ఇదే.వానొస్తే కర్నూలు జిల్లా తుగ్గలి, పగిడిరాయి, తుగ్గలి, జొన్నగిరి సహా చుట్టుపక్కల గ్రామాల్లో వజ్రాలవేట జోరుగా సాగేది. అంతేకాదు నెర్రలు బాసిన ఈ నేలలో బంగారు నిక్షేపాలున్నాయని పరిశోధనల్లో తేలింది. అలా తుగ్గలి మండలం బొల్లవానిపల్లి గ్రామం దగ్గర జియో మైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్టును ఏర్పాటు చేశారు. బంగారం, వెండి వంటి ఖనిజాల వెలికితీతలో ఎంతో అనుభవం వున్న త్రివేణి త్రివేణి ఎర్త్ మూవర్స్, లాయ్‌లాడ్స్ మెటల్ అండ్ ఎనర్జీ లిమిటెడ్, దక్కన్ గోల్డ్ మైన్స్ భాగస్వామ్యంతో జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్ట్ రాయలసీమలో సువర్ణ శకానికి తెరలేచింది.జియో మైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ 70 శాతంతో ప్రధాన వాటాదారులైన త్రివేణి సంస్థ ఎండీ ప్రభాకరన్ ? జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్ట్ త్వరలో మైనింగ్ చేపడుతామని ప్రకటించారు. ఏడాదికి 500 కేజీల ఉత్పత్తి లక్ష్యంగా త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. ఏటా టన్ను బంగారం ఉత్పత్తి చేసేలా ప్రణాళికలు సిద్ధంచేసినట్టు చెప్పారాయన. భవిష్యత్తులో ఇక్కడ బంగారం ఉత్పత్తి మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రస్తుత కొత్తగా నిర్మించిన ప్లాంట్‌లో ట్రయల్ రన్ కొనసాగుతుందన్నారు. భారత్ ఆత్మనిర్భర్ సంకల్పానికి జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్ట్ బాసటగా నిలుస్తుందన్నారు. బంగారం ఉత్పత్తితో పాటు సామాజిక బాధ్యతగా పరిసర గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి తామ ప్రాజెక్ట్ చేయూతనిస్తుందన్నారు ప్రభాకరన్. భూములిచ్చిన రైతు కుటుంబాలకు, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు.

## తలనొప్పిగా మారుతున్న తమ్ముళ్ల తన్నులాటలు

అనంతపురం, అక్టోబరు 10,ఉమ్మడి అనంతపురం జిల్లా లోని కొన్ని నియోజకవర్గాల్లో రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారాయి. అధికార పార్టీ అయినప్పటికీ నాయకుల మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ధర్మవరం , రాప్తాడు వంటి నియోజకవర్గాల్లో పార్టీ లోపలకే సమస్యలు ఏర్పడుతున్నాయి. అయితే ఇప్పటివరకు వీరి మధ్య అనుకున్నంత పెద్దగా సవాళ్లు కనిపించవు.తాజాగా రాయదుర్గం నియోజకవర్గంలో కాల్వ శ్రీనివాసులు పై పార్టీ లోపల విమర్శలు వినిపించాయి. శ్రీనివాసులు సీనియర్ నేత, మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యేగా ఉన్నారు. తన రాజకీయ చరిత్రలో సౌమ్యుడనే పేరు తెచ్చుకున్నాడు, అందరికీ అందుబాటులో ఉండే నాయకుడిగా గుర్తింపు పొందారు. తన సామాజిక వర్గానికి మాత్రమే కాకుండా, అన్ని వర్గాల వారిని కలుపుతూ ముందుకు వెళ్తూ అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు.కానీ, ఇటీవల ఆయనపై సొంత పార్టీలో కొన్ని విమర్శలు వచ్చాయి. రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లో పాత ఘర్షణలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ ప్రాంతాల్లో అధికారపక్షం లోపలే విభేదాలు పెరుగుతున్నాయి.. ఇది స్థానిక రాజకీయ వాతావరణంలో టిడిపి నాయకులకు సవాలు గా మారింది. ఇక ఈ లక్షలు మరీ ఎక్కువ కావడంతో లోకల్ గా కూడా "ఎంతకాలం ఈ గొడవలు?" అనే విమర్శలు వినిపిస్తున్నాయి.వైసీపీ నాయకులు, ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి విషయంలో టిడిపి అనుసరిస్తున్న విధానాలపై ప్రజలు కాస్త తీవ్రమైన విమర్శలు చేస్తున్నారు. రాజకీయంగా కేవలం దూకుడే ఫలితాన్ని ఇవ్వదు. స్థానిక పరిస్థితులు, ప్రజల ఆలోచనలు, సమాజ మార్పులను అర్థం చేసుకుని నాయకులు సరైన వ్యూహాలను రూపొందించుకోవాలి. అలా కాకపోతే భవిష్యత్తులో తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.ఇక చంద్రబాబు నాయుడు ఈ సమస్యపై పెద్దగా దృష్టి పెట్టకపోవడం కూడా వార్తల్లో వినిపిస్తోంది. కానీ, స్థానిక రాజకీయ దృష్ట్యా ఇది సరైన పరిణామం కాదని విశ్లేషకులు చెబుతున్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో నెలకొన్న విభేదాలను సమర్థవంతంగా సర్దుమణిగే విధంగా ఆయన ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని, స్థానిక స్థాయిలో సమైక్యత సాధించడానికి చర్యలు అవసరమని విశ్లేషకులు సూచిస్తున్నారు.మొత్తానికి, ఉమ్మడి అనంతపురం జిల్లాలోని నియోజకవర్గాల్లో నాయకుల మధ్య అంతర్గత విభేదాలు కొనసాగుతున్నప్పటికీ, సవాళ్లను సానుకూలంగా పరిష్కరించే ప్రయత్నాలు ఇప్పటి వరకు లేకపోవడం రాజకీయ వర్గాల్లో ప్రత్యేక చర్చనీయాంశంగా మారింది. టిడిపి నాయకులు మారుతున్న పరిస్థితులను అర్థం చేసుకుని, ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకోవాలి అని రాజకీయ నిపుణులు చెబుతున్నారు.

## శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మెంబర్ మెడా మురళీధర్ కు ఘన సన్మానం

నంద్యాల నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, వాసవి జాగృతి ఇంటర్నేషనల్ క్లబ్ ఉమ్మడి జిల్లాల కర్నూలు నంద్యాల చార్టర్ గవర్నర్ బింగుమళ్ల శ్యామ్ సుందర్ గుప్త ఆధ్వర్యంలో శ్రీశైల దేవస్థానం పాలక మండలి ధర్మకర్తగా నియమించబడిన ఆర్యవైశ్య ముద్దుబిడ్డ సీనియర్ బిజెపి నాయకులు మేడా మురళీధర్ అన్న కుఆయన కార్యాలయంలో ఘనంగాసన్మానించడమైనది.. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షుడు కండె శ్యాంసుందర్ లాల్,ఉపాధ్యక్షులు మల్లిపెద్ది నాగరాజు, బొగ్గరపు జనార్ధన్, కోశాధికారి మామిళ్ల నాగరాజు, అదనపు ప్రధాన కార్యదర్శి ఆదవేణి మురళి,కార్యదర్శులు శివశంకర్,సుబ్బారావు, నంద్యాల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కూరకు శ్రీనివాస దత్తాత్రేయ, కార్యదర్శి సుబ్రమణ్యం,వాసవి జాగృతి ఇంటర్నేషనల్ క్లబ్ సభ్యులు మనోజ్,మోహన్,రంగయ్య, పొట్టిశ్రీరాములు క్లబ్ అధ్యక్షుడు తాళ్లూరి జనార్ధన్, కార్యదర్శి వెంకటేశ్వర్లు ఆఫీసర్ తాళ్లూరి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రిసభను విజయవంతం చేద్దాం...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:- అక్టోబర్ 10 ఈనెల16వ తేదీ భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటన నేపథ్యంలో విచ్చేస్తున్నా సందర్భంగా బహిరంగ సభకు ఉమ్మడి కర్నూలు జిల్లా కూటమి నాయకులు, కార్యకర్తలు అందరం భారీ జన సమీకరణతో బహిరంగ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన జీ.ఎస్టీ 2.0 సంస్కరణలు ప్రయోజనాలపై ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సి.ఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని. ఈ పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవణ్ కళ్యాణ్ పాల్గోన్ననున్నారని అన్నారు. పి.ఎం సభకు బాధ్యత తీసుకోని కూటమి నాయకులు, కార్యకర్తలందరి కలసి విజయవంతం చేద్దామని అన్నారు.

## మున్సిపాల్టీలో వ్యాపార పన్ను గల్లంతు అధికారుల నిర్లక్ష్యం సిబ్బంది చేతివాటం



- -విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 10-నంద్యాల పట్టణంలో వ్యాపార పన్ను వసూళ్లలో తీవ్ర అవకతవకలు వెలుగులోకి వస్తున్నాయి . నిబంధనల ప్రకారం మున్సిపాలిటీ పరిధిలో ఏ వ్యాపారం చేయాలన్నా అనుమతి తప్పనిసరి. చిన్న దుకాణానికి ఏడాదికి రూ.600, మధ్యస్థాయి వ్యాపారానికి రూ.800, పెద్ద వ్యాపారాలకు రూ.1200 పన్ను విధించాలి. మున్సిపల్ పారిశుద్ధ్య విభాగం నుంచి అనుమతి పత్రం తీసుకొని దానిని దుకాణంలో బహిరంగంగా ప్రదర్శించడం తప్పనిసరి.అయితే ఈ నిబంధనలను కట్టబడి అమలు చేయకపోవడంతో పన్ను వసూళ్ళు పూర్తిగా కూలిపోయాయి. గత ప్రభుత్వం కాలంలో నిర్లక్ష్యం కారణంగా బకాయిలు కోట్లకు చేరాయి. ఈ ఏడాది కూడా పన్ను వసూలు అంతంత మాత్రమే .దీనికి తోడు కింది స్థాయి సిబ్బంది దుకాణదారులతో ముసుగులో డీళ్ళు కుదుర్చుకొని ప్రతి నెలా కొంత తీసుకొని అసలు పన్ను వసూలు చేయకుండా వదిలేస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి . ఉన్నతాధికారులు కూడా సమీక్షలు నిర్వహించకపోవడంతో ఈ వ్యవహారం మరింతగా కొనసాగుతోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.మున్సిపాల్టీ పరిధిలో పన్నులు కట్టని భవనాలు ఉన్నట్లు గుర్తించినా వాటిపై చర్యలు తీసుకోవడంలో అధికారులు వెనుకంజ వేస్తున్నారు. పన్ను ఎగవేత దుకాణాలకు విధింపులు చేస్తే ఏటా మున్సిపాల్టీకి లక్షలు ఆదాయం మున్సిపాల్టీకి చేరవచ్చని తెలిసినా అధికారులు మౌనం వహించడం విమర్శలకు దారితీస్తోంది.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన "క్రాంతి" కు అభినందనలు తెలిపిన మల్లెల తనయుడు...



విభారే న్యూస్ అక్టోబర్ 10 ఎమ్మిగనూరు.. ఎమ్మిగనూరు పట్టణం, డా. బాబు జగ్జీవన్ రామ్ కాలనీలో నివాసముండుచున్న సీనియర్ రిపోర్టర్ యస్. రాజేష్ బాబు కూతురు యస్. క్రాంతి 2025 సంవత్సరానికి సంబంధించి నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజీ యందు ఎంబీబీఎస్ సీటు సాధించడంతో టిడిపి నేత, ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ (ఏఐసిసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డాక్టర్ మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు తనయుడు మల్లెల జీవన్ సుశీల్, మాత్ర శ్రీ మెడికల్ ఏజెన్సీ యం.డి.యు.గంగాధర్ లు శుక్ర వారం వారి గృహానికి వెళ్లి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. పేద ఇంటిలో విద్యా కుసుమం విరబూయడం చాలా సంతోషంగా ఉందన్నారు. క్రాంతి ఎంబీబీఎస్ పూర్తి చేసి పేద ప్రజలకు సేవ చేసి వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. మల్లెల గ్రూప్స్ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు.

# జైత్రయాత్రకు నిదర్శనం: దేశం సుధాకర్ రెడ్డికి ఘన సన్మానం





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 10-: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్సీపీ) రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన దేశం సుధాకర్ రెడ్డికి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఆయన అభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలుపుతూ కేక్ కట్ చేసి తమ ప్రత్యేక అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమం సుధాకర్ రెడ్డికి పార్టీలో ఉన్న ప్రాధాన్యతను, రాజకీయ వర్గాల్లో ఆయనకున్న బలమైన పట్టును స్పష్టం చేసింది.?అభినందనల వెల్లువ: కేక్ కటింగ్ తో అభిమానం?రాష్ట్ర కార్యదర్శిగా సుధాకర్ రెడ్డి నియామకం ఆయన నిబద్ధతకు, కష్టానికి లభించిన గుర్తింపుగా భావిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటి వద్దకు, కార్యాలయానికి పెద్ద సంఖ్యలో చేరుకున్న అభిమానులు, పార్టీ కార్యకర్తలు తమ ఆనందాన్ని పంచుకున్నారు. సుధాకర్ రెడ్డి సమక్షంలో వారు కేక్ కట్ చేసి, పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి తమ గౌరవాన్ని ప్రకటించారు. ఈ సందేశం ఒక వ్యక్తిగత విజయం మాత్రమే కాక, వైఎస్సార్సీపీ అధినాయకత్వం సుధాకర్ రెడ్డి పై ఉంచిన నమ్మకానికి నిదర్శనంగా రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి.?రాజకీయ కోణం: పార్టీలో కీలక పాత్రకు సంకేతం?దేశం సుధాకర్ రెడ్డి నియామకం వైఎస్సార్సీపీలో ఆయన కీలక పాత్ర పోషించబోతున్నారనే రాజకీయ సంకేతాలను బలంగా ఇచ్చింది. రాష్ట్ర కార్యదర్శి పదవి పార్టీ సంస్థాగత బలోపేతంలో, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అత్యంత ముఖ్యమైనది. గతంలో పార్టీకి చేసిన సేవలు, క్షేత్ర స్థాయిలో ఆయనకున్న అనుభవం, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పట్ల ఆయనకున్న విశ్వసనీయత ఈ ఉన్నత పదవికి దారి తీశాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.??యువతలో, సామాన్య కార్యకర్తలలో సుధాకర్ రెడ్డికి ఉన్న ఆదరణ, పార్టీని మరింత ముందుకు నడిపించడానికి ఉపకరిస్తుందని శ్రేయోభిలాషులు గట్టిగా నమ్ముతున్నారు. ఈ సన్మానం, అభినందనల పరంపర సుధాకర్ రెడ్డి రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో మరింత చురుకైన పాత్ర పోషించడానికి మరింత ప్రేరణ, బలం ఇస్తుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.?భవిష్యత్తుపై దృష్టి:?రాష్ట్ర కార్యదర్శిగా సుధాకర్ రెడ్డి పార్టీ అజెండాను, లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్లేందుకు తనవంతు కృషి చేస్తారని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో వైఎస్సార్సీపీ మరింతగా ప్రజాభిమానాన్ని చూరగొంటుందని వారు ధీమా వ్యక్తం చేశారు. సుధాకర్ రెడ్డి కూడా ఈ సందర్భంగా మాట్లాడి, పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, ప్రజలకు మరింత చేరువయ్యేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# క్రాంప్టన్ -52 కోట్ల విలువ కలిగిన తొలి ప్రధాన సోలార్ రూఫ్‌టాప్ ఆర్డర్‌ను పొందింది,

### ఇది 20,000 కోట్ల పైగా విలువను కలిగివున్న పెద్ద మార్కెట్లో తన వ్యూహాత్మక ప్రవేశాన్ని సూచిస్తుంది

Crompton

విభారే. న్యూస్. నెట్ వర్క్. అక్టోబర్. 10ఈ ఆర్డర్ క్రాంప్టన్ యొక్క స్థిరమైన ఇంధన పరిష్కారాల పట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తుంది మరియు భారతదేశం యొక్క వేగంగా అభివృద్ధి చెందుతున్న సౌర రంగంలో కంపెనీని విశ్వసనీయ సంస్థగా నిలబెడుతుందివిశాఖపట్నం, అక్టోబర్, 2025 – క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (క్రాంప్టన్), భారతదేశంలోని ప్రముఖ కన్స్యూమర్ ఎలక్ట్రికల్ కంపెనీల్లో ఒకటి, ఈ రోజు తెలంగాణ మార్కెట్లో తన మొదటి ప్రధాన సోలార్ రూఫ్‌టాప్ ఆర్డర్‌ను -52 కోట్లతో సాధించడం ద్వారా ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది. ఈ వ్యూహాత్మక చర్య, క్రాంప్టన్ బ్రాండ్ యొక్క నమ్మకమైన మరియు బలమైన పంపిణీ నెట్‌వర్క్ ద్వారా స్థిరమైన ఇంధన పరిష్కారాలలో వృద్ధిని ముందుకు నడిపించడంపై కంపెనీ నిబద్ధతను హైలైట్ చేస్తుంది. 20% కంటే ఎక్కువ వేగంతో వృద్ధి చెందుతున్న 20,000–25,000 కోట్ల పెద్ద మరియు విస్తరిస్తున్న సోలార్ రూఫ్‌టాప్ మార్కెట్‌ను క్రాంప్టన్ సమర్థవంతంగా ప్రభావితం చేయడానికి సన్నద్ధంగా ఉంది.ఈ గణనీయమైన విజయం పెద్ద సోలార్ రూఫ్‌టాప్ విభాగంలో క్రాంప్టన్ యొక్క వ్యూహాత్మక ప్రవేశాన్ని ప్రతిబింబిస్తూ, భారతదేశ సౌర శక్తి మార్కెట్లో కంపెనీని విశ్వసనీయ మరియు నమ్మదగిన సంస్థగా నిలబెడుతుంది.సోలార్ రూఫ్‌టాప్‌లో క్రాంప్టన్ ప్రవేశం దాని మొత్తం అడ్రసబుల్ మార్కెట్ (టిఎఎం)ను ?75,000-1 లక్ష కోట్ల నుండి ?2 లక్షల కోట్లకు గణనీయంగా విస్తరించే విస్తృత వ్యూహంతో మిళితమై ఉంది. సంయుక్త సోలార్ పంపులు మరియు సోలార్ రూఫ్‌టాప్‌ల విభాగం ?40,000-?50,000 కోట్ల పెద్ద అవకాశ పరిమాణాన్ని సూచిస్తుంది. క్రాంప్టన్ దాని విశ్వసనీయమైన మరియు నమ్మదగిన బ్రాండ్ మరియు విస్తృతమైన పంపిణీ నెట్‌వర్క్ ద్వారా ఈ వృద్ధిని పొందుతుంది. పెద్ద ఆర్డర్లు మరియు సోలార్ పంపులలో బలమైన పైప్‌లైన్‌తో కంపెనీ ఇప్పటికే బలంగా ఊపందుకుంది.దీనిపై వ్యాఖ్యానిస్తూ, మిస్టర్. ప్రోమిత్ ఘోష్, మేనేజింగ్ డైరెక్టర్ మరియు సిఇఒ, క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ ఇలా అన్నారు,"పునరుత్పాదక ఇంధన రంగం, ముఖ్యంగా సోలార్ రూఫ్‌టాప్‌లు, భారతదేశ ఇంధన విభాగానికి ప్రగతిశీలమైన పరివర్తన అవకాశాలను అందిస్తున్నాయి. ఈ విభాగంలో క్రాంప్టన్ ప్రవేశం, సుస్థిరత పట్ల మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. మా దృష్టి కేవలం అధిక-పనితీరు, వినూత్న ఉత్పత్తులను అందించడం మాత్రమే కాదు, భారతదేశ గ్రీన్ ఎనర్జీ పరివర్తనలో ప్రధాన భాగస్వామిగా మారడం ద్వారా క్రాంప్టన్‌కు వేగవంతమైన వృద్ధిని సాధించడం, అలాగే దేశానికి స్థిరమైన భవిష్యత్తును నిర్మించడం."ఆయన ఇంకా చెప్పారు, "మా మొదటి ప్రధాన సోలార్ రూఫ్‌టాప్ ఆర్డర్‌ను పొందడం, ఈ విభాగానికి ఒక కీలకమైన మైలురాయిగా నిలుస్తుంది. ఇది మన సామర్థ్యాలను ధృవీకరిస్తూ, విపరీతమైన డిమాండ్ ఉన్న రంగంలో వేగవంతమైన వృద్ధికి వేదికను ఏర్పరుస్తుంది. మా బ్రాండ్ బలం మరియు పంపిణీ పరిధిని ఉపయోగించి, వినియోగదారులు మరియు విస్తృత పర్యావరణ వ్యవస్థకు విలువను అందించడానికి మేము శక్తివంతమైన స్థితిలో ఉన్నాము. ?20,000??25,000 కోట్ల విభాగానికి సంభావ్యత అపారమైనది, మరియు మేము మా మార్కెట్లను విస్తరించేటప్పుడు ఆవిష్కరణ మరియు శ్రేష్ఠతను కొనసాగించడం పట్ల నిబద్ధతగా ఉన్నాము."సోలార్ రూఫ్‌టాప్ విభాగంలో క్రాంప్టన్ విజయవంతమైన ప్రవేశం కేవలం దాని పోర్ట్‌ఫోలియోకు అదనంగామారడం మాత్రమే కాకుండా, ఇంధన సామర్థ్యం మరియు సుస్థిరతలో సమగ్ర భాగస్వామిగా మారడానికి కీలకమైన మార్పును సూచిస్తుంది. భారతదేశ సౌర శక్తి సామర్థ్యాన్ని సక్రమంగా ఉపయోగించుకుంటూ, క్రాంప్టన్ తన పర్యావరణ, సామాజిక మరియు పాలన (ఇఎస్‌జి) ఆదేశాలపై నిబద్ధతను బలోపేతం చేస్తూ, భారతదేశ ఇంధన డిమాండ్ల తదుపరి తరంగాన్ని సద్వినియోగం చేసుకునే భవిష్యత్తు దిశగా ఆలోచించే వినియోగదారు విద్యుత్ నాయకుడిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటుంది

## ఈ పండుగ సీజన్‌లో అందరినీ ఆకర్షిస్తూ, విజయవాడ లో ప్రాధాన్య ఎస్ యూ వి గా మారిన టాటా పంచ్ సెప్టెంబర్ 2025 లో భారతదేశంలోని టాప్ 5 కార్లలో ఒకటిగా నిలిచింది




విభారే. న్యూస్ నెట్వర్క్ అక్టోబర్ 10విజయవాడ, అక్టోబర్ 10: టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ (టీఎంపీవీ) 2025 సెప్టెంబర్‌లో దేశీయ అమ్మకాలలో రెండవ స్థానంలో నిలిచింది, దీని విజయానికి బలమైన మరియు విభిన్నమైన ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో కారణం. ఈ వృద్ధిలో టాటా పంచ్ ముందంజలో ఉంది ? అదే కాలంలో భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన ఐదు కార్లలో ఒకటిగా నిలిచింది. పెట్రోల్, ఐసిఎన్జి మరియు ఎలక్ట్రిక్ వేరియంట్లలో లభించే పంచ్, తన కాంపాక్ట్ మార్కెట్, నో-కాంప్రమైజ్ ఎస్‌యూవీ ఫీచర్లు మరియు క్లాస్-లీడింగ్ సౌకర్యాలతో కస్టమర్లకు ఇష్టమైన ఎంపికగా మారింది. దేశవ్యాప్తంగా మొదటిసారి కారు కొనుగోలుదారుల్లో 69% మంది పంచ్‌ను ప్రాధాన్య ఎంపికగా ఎంచుకున్నారు.పంచ్ ఆంధ్రప్రదేశ్ లో అత్యంత ప్రియమైన కార్లలో ఒకటిగా మారిపోయింది 25% వాటాను సాధించి, రాష్ట్రంలోని అత్యంత ప్రియమైన కార్లలో ఒకటిగా నిలిచింది. ప్రత్యేకంగా విజయవాడలో, ఈ ఎస్‌యూవీ అమ్మకాల్లో 2 రెట్లు గణనీయమైన వృద్ధి సాధించింది. దాని బోల్డ్, స్పోర్టీ మరియు యూత్‌ఫుల్ డిజైన్, టెక్-ఫార్వర్డ్ ఫీచర్లు, మరియు సెగ్మెంట్‌లో అత్యుత్తమ భద్రత ( ఐ సి ఈ వెర్షన్ కోసం జి ఎన్ సి ఏ పి 5 స్టార్; ఇవి వెర్షన్ కోసం బంకాప్ ఎ జి ఎన్ సి ఏ పి 5 స్టార్ రేటింగ్) పంచ్‌కు అద్భుతమైన విలువను అందిస్తాయి, ఇంకా ఇటీవలి ఊపు సంస్కరణల ద్వారా ఈ విలువ మరింత పెరిగింది. నవరాత్రి 2025 సమయంలో, పి యం పి వి యొక్క జాతీయ అమ్మకాలలో పంచ్ 33% వాటాను కలిగి ఉండడం ద్వారా,దేశంలో అత్యంత విశ్వసనీయ మరియు ప్రాధాన్యమున్న వాహనాల్లో ఒకటిగా తన స్థానాన్ని మరింత స్థిరపరుచుకుంది.పంచ్ విజయం దాని విస్తృత ఆకర్షణ ద్వారా కొనసాగించబడుతుంది:ప్రజల వాహనం: "ఎక్కడికైనా తీసుకెళ్లవచ్చు" లక్షణంతో, పంచ్ నగర వీధులలో సౌకర్యంగా నడవడమే కాకుండా, వేర్వేరు ప్రాంతాలను సందర్శించడం కోసం కారును కోరుకునే వినియోగదారులను ఆకట్టుకుంటుంది. దాని ఆచరణాత్మకత, మొదటిసారి కారు కొనుగోలు చేసే వారికి ప్రాధాన్య ఎంపికగా మార్చగా, డిజైన్ మరియు డ్రైవింగ్ సౌలభ్యం మహిళా కస్టమర్లలో దీనిని మరింత ప్రజాదరణ పొందేలా చేశాయి ? వారు ఇప్పుడు పంచ్ వల యజమానులలో దాదాపు 25% ఉన్నారు.భద్రత మరియు నమ్మకం: ఐ సి ఇ మరియు ఇ వి వేరియంట్లలో 5-స్టార్ భద్రతా రేటింగ్‌లు కలిగివున్న తొలి కారుగా, పంచ్ తన విభాగంలో ప్రమాణాలను పునర్నిర్వచించింది.సెగ్మెంట్-డిఫైనింగ్ ఐకాన్: 2021లో ప్రారంభించబడినప్పటి నుండి, పంచ్ సబ్-కాంపాక్ట్ ఎస్ యూ వి కేటగిరీకి మార్గదర్శకంగా నిలిచింది. జూ2024లో ఇది భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన కారుగా మారింది. దాని బలమైన ఊపును కొనసాగిస్తూ, సెప్టెంబర్ 2025లో భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన టాప్ ఐదు కార్లలో స్థానం సంపాదించింది, మొదటిసారి కొనుగోలుదారులకు నమ్మకమైన, ఫీచర్-రిచ్ ఎస్ యూ వి అనుభవాన్ని అందిస్తోంది.ఎంపిక మరియు ఆవిష్కరణ: పంచ్, పెట్రోల్, సి ఎన్ జి మరియు ఈ వి పవర్‌ట్రెయిన్‌లలో అందించబడుతుంది?భారతదేశపు మొట్టమొదటి ట్విన్-సిలిండర్ ఐసీఎన్జి ఎస్ యు వి తో సహా?సరసమైన ధరతో, స్థలం లేదా పనితీరుపై రాజీ పడకుండా సరసమైన ధరను నిర్ధారిస్తుంది.విస్తృత-ఆధారిత ఆకర్షణ: టాటా పంచ్ నిజమైన పాన్-ఇండియా ఉనికిని కలిగి ఉంది, యాజమాన్యం టైర్ 1 (24%), టైర్ 2 (47%) మరియు టైర్ 3 (29%) నగరాల్లో విస్తరించి ఉంది. టైర్ 2 మార్కెట్లలో దాని బలమైన ప్రాచుర్యం పంచ్ యొక్క బహుముఖ ప్రజ్ఞను, విశ్వసనీయతను మరియు విస్తృత వినియోగదారుల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది. 6 లక్షలకు పైగా గర్వించదగిన కస్టమర్లతో, టాటా పంచ్ మహారాష్ట్ర మరియు భారతదేశం అంతటా కొనుగోలుదారుల నమ్మకాన్ని గెలుచుకోవడం కొనసాగిస్తోంది, ఈ విజయంతో ప్రయాణీకుల వాహన మార్కెట్లో టాటా మోటార్స్ నాయకత్వం మరింత బలోపేతం చేస్తుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190